క్లుప్తంగా

పది వరకే ఉపాధి పనులు



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

మాకవరపాలెం: వేసవి నేపథ్యంలో ఉదయం 10 గంటల వరకే ఉపాధి పనులు చేయించాలని ఎంపీడీవో జి.చంద్రరావు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జంగాలపల్లిలో ఉపాధి పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్ షీట్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎంత పనిచేస్తే గిట్టుబాటు కూలి వస్తుందో అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థుల సంఖ్య పెరగాలి



ఎంఈవో, సీఆర్పీలతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

మాకవరపాలెం/గొలుగొండ: విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో పి.అప్పారావు ఆదేశించారు. మాకవరపాలెం ఎంఈవో కార్యాలయంలో ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో పి.ఎస్.ఎన్.మూర్తి, సీఆర్పీలపతో మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏఎల్‌పురం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. ఇక్కడ విద్యా విధానం, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు టోఫెల్ పరీక్ష

మాకవరపాలెం: మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు టోఫెల్ పరీక్ష నిర్వహించారు. గిడుతూరు ఉన్నత పాఠశాలలో పరీక్షను ఎంఈవో మూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీ ప్యానల్ ద్వారా ఆడియో క్లిప్పింగ్స్ వినిపించి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించామన్నారు. ఇందులో అర్హత సాధించిన వారిని అమెరికాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రిన్సిన్ యూనివర్సిటీ సందర్శనకు పంపిస్తామన్నారు.

800 లీటర్ల పులుపు ధ్వంసం

గొలుగొండ: మండలంలో అనంతసాగరం గ్రామ సమీపాన కొండ ప్రాంతాల్లో 800 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశామని ఎస్‌ఐ కృష్ణారావు శుక్రవారం తెలిపారు. ఇక్కడ సారా తయారీపై సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. సారా తయారీ, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



ప్రచారం చేస్తున్న రమణమ్మ

చీడికాడ: డిప్యూటీ సీఎం బూడి సతీమణి రమణమ్మ మూడో రోజు శుక్రవారం సాయంత్రం చీడికాడలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించారు. నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దిన ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనూరాధను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, ఈర్లె చైతన్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ వితరణ

చోడవరం రూరల్: జన్నవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు విశాఖ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ రూ.20 వేల విలువైన సైకిళ్లు, స్పోర్ట్సు కిట్లను అందజేసింది. గతంలో రూ.50 వేల కంప్యూటర్ సిస్టమ్, ప్రింటర్‌లను అందశామని క్లబ్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. లయన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ, పూర్వపు ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, అశోక్ అగర్వాల్ విద్యార్థులకు సైకిళ్లు, కిట్లను సర్పంచ్ కోశం సన్యాసిరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మరిశా ఈశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయిని వి.వి.కె.పద్మావతిల సమక్షంలో అందజేశారు.

ఇంటర్ ఫలితాల్లో మోడల్, కేజీబీవీలదే హవా



నాగ రమ్య (963)



పి.వేణి(బైపీసీ 416)



వి.దుర్గాభవాని (922)



టి.మల్లిక(948)



గంట్ల సాయి(430)



నైదాన జ్యోతి(956)



వెంకటపద్మ (410)



చైతన్య (936)



లక్ష్మి (463)

నర్సీపట్నం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ జి. నాగరమ్య-963, పి.వేణి -947, ఎంపీసీలో ఎస్.అనుషా -889, ప్రథమ సంవత్సరం బైపీసీలో బి.రాములమ్మ -440 మార్కులకు 416, కె.శ్రీజ -412, బి.శ్యామల -407 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎ.రాజేశ్వరి తెలిపారు.

ఏపీ మోడల్ కళాశాల..

వేములపూడి ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 81 శాతం, ద్వితీయ సంవత్సరంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె.ఎస్.డి.సంధ్య తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.దుర్గా భవాని -922, బైపీసీలో టి.మల్లిక -948, సీఈసీలో ఎల్.భానుప్రియ -835, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.లక్ష్మీ -460, బైపీసీలో కె.స్పందన -426 మార్కులు సాధించారన్నారు.

రావికమతం: ఇంటర్ ఫలితాల్లో గర్నికం కేజీబీవీ, మరుపాక ఏపీ మోడల్ స్కూల్‌కు 89శాతం, కొత్తకోట జూనియర్ కాలేజీకి 56.5 శాతం ఫలితాలు వచ్చాయి. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 101 మందికిగాను 90 మంది పాసయ్యారు. గర్నికం కేజీబీవీ విద్యార్థిని ఎస్ జస్మిత -934, మరుపాక మోడల్ స్కూల్ బైపీసీ విద్యార్థిని పచ్చికూర రేవతి -932 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. కొత్తకోట జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో 23 మందికి 13 మంది పాసయ్యారు. బైపీసీలో పద్మశ్రీ -913, ఎంపీసీలో హారిక 910 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లు సత్య సునీల్, సత్యవతి అభినందించారు.

వడ్డాది కేజీబీవీ సత్తా

బుచ్చెయ్యపేట: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వడ్డాది కేజీబీవీ విద్యార్థినులు సత్తా చాటారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 34 మందికిగాను 31 మంది విద్యార్థినులు పాసై 92 శాతంతో, ప్రథమ సంవత్సరంలో 37 మందికిగాను 27 మంది విద్యార్థినులు 73 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో నైదాన జ్యోతి - 956 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలవగా, మాడిన నాగమ్మ -953, పాతి లత -942 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో అధికారి వెంకట పద్మ - 410 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలవగా, కాకినాడ లోహిత - 407, ఉలబాల జ్ఞానేశ్వరి - 395 మార్కులు సాధించారు. వడ్డాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫస్టియర్‌లో 70 మంది విద్యార్థులకు గాను 15 మంది 21.4 శాతంతో, ద్వితీయ సంవత్సరంలో 65 మందికిగాను 30 మంది విద్యార్థులు 46 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. తురకలపూడికి చెందిన సాధారణ రైతు కుటుంబం గంట్ల అప్పలనాయుడు, లక్ష్మిల కుమారుడు సాయి ఇంటర్ మెదటి సంవత్సరం ఎంపీసీలో 430 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

రోలుగుంట: స్థానిక జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 168కిగాను 99 మంది ఉత్తీర్ణత చెంది 60 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో ఎంపీసీ విద్యార్థిని మడ్డు గౌతమి 470కి గాను 463 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 124 మంది హాజరు కాగా 106 మంది ఉత్తీర్ణత చెంది 85 శాతం ఫలితాలు సాధించారు. ఎంపీసీ విద్యార్థిని ఎం. రేవతి 971 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎం.అప్పలరాజు తెలిపారు. కేజీబీవీ నుంచి ప్రథమ సంవత్సరంలో 37 మందికిగాను 36 మంది ఉత్తీర్ణత చెంది 97.29 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో ఆర్. భావన 485 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 25 మందికిగాను 24 మంది పాసై 96 శాతం ఫలితాలు సాధించారు. 969 మార్కులతో కె.మాధవి టాపర్‌గా నిలిచిందని ఎస్వో తులసి తెలిపారు.

కె.కోటపాడు: కింతాడ కేజీబీవీలో ఇంటర్ ఫలితాల్లో 92శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో 36 మందికి 33 మంది విద్యార్థినులు పాసయ్యారు. వీరిలో ఎం.చైతన్య 936 మార్కులతో టాపర్‌గా నిలిచింది. మొదటి సంవత్సరంలో 39 మందికి 29 మంది పాసయ్యారు. 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 463 మార్కులతో బి.లక్ష్మి టాపర్‌గా నిలిచింది. వీరిని ప్రిన్సిపాల్ బి.చిన్నమ్మలు అభినందించారు.



కె.మాధవి



మడ్డు గౌతమి



ఎం.రేవతి



ఆర్.భావన

మాడుగుల: స్థానిక జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో 210 మందిగాను 104 మంది, ఫస్టియర్‌లో 240 మందికిగాను 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీసీలో మెసూరి తేజ - 971, ఆకుల ఆశ్రిత -918, బైపీసీలో ద్రాక్షారపు మేఘన -844 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ ఆర్.శిరీషారాణి, ఉపన్యాసకులు రామకృష్ణ తదితరులు అభినందించారు.

దేవరాపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ (జనరల్) 89 మందికిగాను 8 మంది, సెకండియర్‌లో 93 మందికి 37 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సుల్లో ఫస్టియర్‌లో 25 మందికిగాను 9 మంది, సెకండియర్‌లో 49 మందికి 31 మంది పాసయ్యారు. తెనుగుపూడి డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ఇంటర్ ఫస్టియర్‌లో 50 మందికిగాను 9 మంది ఉత్తీర్ణులై 18 శాతం ఫలితాలు సాధించారు. సెకండియర్‌లో 55 మందికి 16 మంది పాసయ్యారు. ఎంపీసీలో కె.మనోజ్‌కుమార్ 463 మార్కులు, ఎస్. కార్తీక్ 967 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. బేతపూడి కేజీబీవీలో ఫస్టియర్‌లో 24 మందికి గాను 19 మంది, ద్వితీయ సంవత్సరంలో 11 మందికి 8 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో దొగ్గ అనిత -453, పెద్దాడ కుమారి -791 అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ భువన మాధురి తెలిపారు.



మోసూరి తేజ(971)



ఆకుల ఆశ్రిత (918)



ద్రాక్షారపు మేఘన



కె.మనోజ్ కుమార్(463)



ఎస్. కార్తీక్ (967)



దొగ్గ అనిత (453)

5 పంచాయతీల్లో వలంటీర్ల రాజీనామా



పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందిస్తున్న కొంకసింగి గ్రామ వలంటీర్లు



రాజీనామా చేసిన కుసుర్లపూడి, రొంగలపాలెం వలంటీర్లు



రాజీనామా పత్రాలతో మర్రిపాలెం సచివాలయ వలంటీర్లు

గొలుగొండ: కొంకసింగికి చెందిన గ్రామ వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వీటి పత్రాలు శుక్రవారం వారు పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కక్షగట్టి ప్రజలకు సేవలు అందించకుండా కోర్టుకు వెళ్లడం బాధకరమన్నారు. రాజీనామాలు చేసి ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం పనిచేస్తామని తెలిపారు.

రోలుగుంట: మండలంలో కుసుర్లపూడి, రొంగలపాలెం పంచాయతీల నుంచి 17 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. వీటి పత్రాలను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని అడ్డుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెడ్డపేరు తేవడానికి వలంటీర్ వ్యవస్థపై ఫిర్యాదు చేశారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును విమర్శించారు.

నాతవరం: తమ రాజీనామాలతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మరింత మద్దతు పెరుగుతుందని వలంటీర్లు ధీమా వ్యక్తం చేశారు. మర్రిపాలెం, నాతవరం పంచాయతీల్లో 24 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. వీటి పత్రాలను ఎంపీడీవో జాగరపు రాంబాబుకు అందజేశారు. తమపై చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పుడు తామంతా రాజీనామా చేసి ధైర్యంగా గ్రామాల్లో తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ నేతలు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న తమపై కక్షసాధింపునకు దిగిన టీడీపీ నేతలకు సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు.

ప్రైవేట్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు



ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిద్య కళాశాల కరస్పాండెంట్ సత్యవేణి, అధ్యాపకులు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న రిషీ కళాశాల కరస్పాండెంట్ సతీష్



ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న వివేకానంద కరస్పాండెంట్ దొరబాబు

నర్సీపట్నం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల యాజమాన్యాలు సత్కరించాయి.

శ్రీవిద్యకళాశాల..

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైపీసీలో కె.యమున 440 మార్కులు, ఎంపీసీలో బి.రోహిత్, ప్రియవర్షిత 460, బి.ప్రదీప్ 457, కాత్యాయిని 454 మార్కులు సాధించారు. సెకండియర్‌లో జి.ప్రియద్రాక్షాయిని ఎంపీసీలో 984, ఎల్.హెచ్.ఎస్. వినయ్ 976, బైపీసీలో కె.నియోలిన్ 966, వి.నిహారిక 962 మార్కులు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ గాడి సత్యవేణి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థును సన్మానించారు.

రిషి కళాశాలలో...

రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో కె.దుర్గా గాయిత్రీ 464, బైపీసీలో యు.ప్రణతి 434 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో బి.ఎస్. సాత్విక 989 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.సతీష్ అభినందించారు.

వివేకానంద జూనియర్ కళాశాలలో...

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో పి.హర్షిక 421, ఇ.లావణ్య 415, పి.తేజశ్విని 413, జి.వెంకటవాణి 401 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఎస్.కె. షర్మిల 473, పి.జయశ్రీ 446, ఎస్.భవాని 436, ఎల్. శ్యామల 435 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీలో డి.రామ్‌చరణ్ 837, ఎంపీసీలో వై.మోహన్ 853, పి.సింహాద్రి 842, ఒకేషనల్ విభాగంలో ఎస్.దుర్గాభవాని 980, ఎ.సూర్యకళ 975, సిహెచ్.ఝాన్సీ 971 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఎ.ఎస్.ఎస్.జి.దొరబాబు, డైరెక్టర్ బి.సునీల్‌కుమార్, ప్రిన్సిపాల్ అప్పారావు, ఎం.రమణ అభినందించారు.

శ్రీప్రగతిలో...

ఇంటర్ ఫలితాల్లో శ్రీప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీ బి.సాయిలక్ష్మీదీప్తి 465, కె.టి.దివ్య 463, సిహెచ్. సాయి మనోజ్ 462, పి.జ్యోతిర్మయిదేవి 429, సెకండియర్ ఎంపీసీలో సిహెచ్.కోటిలోక్ తేజ 989, కె.జె.ఐశ్వర్య లక్ష్మి 986, ఎం.నవ్య 983, బైపీసీలో కె.శ్రావణి 986 మార్కులు సాధించారని కరస్పాండెంట్ యు.సత్తిబాబు తెలిపారు. వీరందరిని కళాశాల చైర్మన్ డాక్టర్ రాయపురెడ్డి శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

రవితేజలో..

ఇంటర్ ఫలితాల్లో రవితేజ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సెకండ్ ఎంపీసీ ఎం.శ్రీజ 983, బైపీసీలో ఎల్.గాయిత్రి 423 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఒబ్బలరెడ్డి మోహన్ ఆనంద్, అధ్యాపకులు అభినందించారు. ఎస్ఎఎస్ ఒకేషనల్ కళాశాలకు చెందిన బి.సౌమ్య వెటర్నరీ కోర్సులో 941 మార్కులు సాధించిందని కరస్పాండెంట్ సూరెడ్డి ఉమా మహేశ్వరి తెలిపారు.



ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న శ్రీప్రగతి కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, కరస్పాండెంట్ సత్తిబాబు

అవినీతి అనకొండ అయ్యన్నపాత్రుడు



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్



ఓటర్లకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గణేష్

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: నారా వారి లిక్కర్ స్కాంలో ప్రధాన సూత్రధారి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడేనని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ విమర్శించారు. మున్సిపాలిటీలోని 1, 2 వార్డుల్లో శుక్రవారం ఆయన పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ఎమ్మెల్యేకు జనం నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే, మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు కంటే అవినీతిపరుడు ఇంకెవరున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికలు వస్తేనే నియోజకవర్గ ప్రజలు గుర్తొస్తారని విమర్శించారు. లిక్కర్ స్కాంలో కోట్ల రూపాయలు దోచుకున్న అయ్యన్నకు ఓటేస్తే అథోగతే అన్నారు. మంచి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీకాంత్, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని, వార్డు ఇన్‌చార్జి నల్లబెల్లి రామకృష్ణ, ముస్లిం కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే మా మద్దతు

- ఐయితంపూడి గ్రామస్తుల ఉద్ఘాటన



వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటిస్తున్న ఐయితంపూడి గ్రామస్తులు

బుచ్చెయ్యపేట: తమకు అండగా ఉండి మేలు చేస్తున్న వైఎస్సార్ సీపీకే సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఐయితంపూడి గ్రామస్తులు ప్రకటించారు. ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీ, ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు, సర్పంచ్ పెద్దాడ నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు తదితరులు శుక్రవారం ఐయితంపూడిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇక్కడ చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వేతనదారులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ పాలనలో తామంతా సంతోషంగా ఉన్నామని, సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రెండోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తెలిపారు. మండలంలో శివారున ఉన్న తమ గ్రామాన్ని పంచాయతీగా మార్చడమే గాక 70 ఏళ్లుగా రోడ్డు సదుపాయం లేని గ్రామానికి తారురోడ్డు వేసి వేసిన ధర్మశ్రీని రెండోసారి గెలిపిస్తామని ముచ్చకర్ల వెంకటరావు, శివ, ఐయితరెడ్డి రమణ, ముచ్చకర్ల మహాలక్ష్మినాయుడు, ముచ్చకర్ల బాబులనాయుడు, మరిసా కొత్తనాయుడు, పిల్లా బాపునాయుడు, ఐయితరెడ్డి శ్రీను, ముచ్చకర్ల గోవింద, రాజునాయుడు, ఐయితరెడ్డి గోవింద తదితరులు జేజేలు పలుకుతూ మద్దతు తెలిపారు. పార్టీ మండల నాయకులు ముచ్చకర్ల అప్పారావు, గోపిశెట్టి శ్రీను, వెంకటరమణ, గుమ్మిడి రాజునాయుడు పాల్గొన్నారు.

50 ఏళ్ల చరిత్రను తిరగ రాద్దాం

- పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ



చౌడువాడలో మాట్లాడుతున్న అభ్యర్థిని అనురాధ



అర్జునగిరిలో మాట్లాడుతున్న మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ

చీడికాడ: మాడుగుల నియోజకవర్గంలో 50 ఏళ్ల తర్వాత ఒక మహిళగా తనకు సేవలందించే అవకాశం వచ్చిందని, ప్రజల దీవెనలతో చరిత్రను తిరగరాసే రోజు త్వరలో రానుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. శుక్రవారం ఆమె అర్జునగిరి, తురువోలు, చుక్కపల్లి, చెట్టుపల్లి, పెదగోగాడ గ్రామాల్లో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ వలంటీర్ వ్యవస్థతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించి ఇంటింటికీ ఎంతో మేలు చేశారన్నారు. తన తండ్రి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు బాటలో తాను నడుస్తూ అందరికీ అండగా ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తనను ఆశీర్వదించాలని కోరారు. అర్జునగిరిలో సర్పంచ్ బోడాల రమాదేవి, మహిళలు అనురాధను సన్మానించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, విశాఖ డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, ఎంపీపీ కురచా జయమ్మ, నారాయణమూర్తి, జెడ్పీటీసీ లాలం శారదజానకీరామ్, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య పాల్గొన్నారు.

కె.కోటపాడు: వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చౌడువాడలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనురాధ మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో గ్రామానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని శివాజీరాజు అన్నారు. మరలా అభివృద్ధి చేయాలంటే వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, మండల జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల సాయిప్రసాద్, ఏఎంసీ డైరెక్టరు రాజి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు గోవిందరావు, రాముయుడు, పాల సంఘం మాజీ అధ్యక్షుడు కోమార ఎర్రునాయుడు, రాజి రమణ, ధనిమిశెట్టి అప్పారావు, బొడ్డు దేముడుబాబు, గండి సత్యం, సిరపరపు నాయుడుబాబు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపిస్తే పేదలకు కడగండ్లు

- నాతవరం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్ సతీమణి పెట్ల కళావతి



నాతవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్ సతీమణి కళావతి

నాతవరం: సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి కోరారు. శుక్రవారం రాత్రి నాతవరంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. పుర వీధుల్లో పర్యటించి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఉమా శంకర్ గణేష్, ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ టీడీపీని గెలిపిస్తే గత జన్మభూమి కమిటీల పాలన కష్టాలు వస్తాయని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు పొందాలంటే వారి చుట్టూ తిరిగాల్సి వస్తుందన్నారు. దగాకోరు హామీలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని, వాటిని నమ్మొద్దని కోరారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, డీసీసీబీ డైరెక్టరు అంకంరెడ్డి పార్వతి, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, నాతవరం -1,2, ఎంపీటీసీలు కరక రేణుక, చెక్కా ప్రభావతి, పామాయిల్, కాపు కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు పైల పోతురాజు, శిరుసుపల్లి నర్సింగరావు, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగగోపి, పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చెక్కా జోగిరాజు, నాయకులు శెట్టి నూకరాజు, అపిరెడ్డి మాణిక్యం, లంక రాంబాబు పాల్గొన్నారు.